

ఓటు హక్కును వినియోగించుకున్న ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జనార్దన్‌గౌడ్



దివ్యాంగుడిని వీల్ చైర్‌తో తీసుకువస్తున్న వలంటీర్



గాంధారిలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జాజాల సురేందర్

# ప్రశాంతంగా పోలింగ్




ఎల్లారెడ్డిలోని జడ్పీహెచ్ఎస్‌లో ఓటు వేసేందుకు బారులు తీరిన మహిళలు

- ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు
- ఎన్నికల తీరును పరిశీలించిన ఎమ్మెల్యే జాజాల, అధికారులు
- పోలీసుల పకడ్బందీ బందోబస్తు

నమస్తే తెలంగాణ యంత్రాంగం, నవంబర్ 30 : జిల్లాలోని ఎల్లారెడ్డి నియోజకవర్గంలో గురువారం నిర్వహించిన ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. పోలింగ్ కేంద్రాల వద్ద అధికారులు మౌలిక వసతులు కల్పించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ప్రజాప్రతినిధులు, నాయకులు తమ స్వస్థలాల్లో కుటుంబీకులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొదటిసారి ఓటు హక్కును వినియోగించుకున్న యువత సంతోషం వ్యక్తంచేశారు. పలు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద వలంటీర్లు తమ సేవలను అందించారు. ఐకేపీ, ఆశ వర్కర్లు విధులను నిర్వహించారు. దివ్యాంగులు, వృద్ధుల కోసం ప్రత్యేకంగా వీల్ చైర్లను అందుబాటులో ఉంచారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సురేందర్ భార్య భార్గవితో కలిసి లింగంపేట మండలం నల్లమడుగు గ్రామంలోని పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.



సీతాయిపల్లిలో క్యూలో నిల్చున్న ఓటర్లు



గాంధారిలో ఓటేసేందుకు క్యూలో నిల్చున్న మహిళలు



ఎల్లారెడ్డి మండలం తిమ్మారెడ్డి గ్రామంలో బారులు తీరిన ఓటర్లు



గోకుల్ తండాలో ఎన్నికలను నిర్వహిస్తున్న అధికారులు



ఎల్లారెడ్డిలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న రిటర్నింగ్ ఆఫీసర్ మన్నె ప్రభాకర్



నాగిరెడ్డిపేట మండలం ఆత్మాకూర్‌లో కుటుంబ సభ్యులతో కలిసి ఓటేసిన జడ్పీటీసీ మనోహర్‌రెడ్డి



గాంధారిలో ఓటు వేసేందుకు బారులు తీరిన ప్రజలు



తాడ్వాయిలో ఓటర్ల క్యూ



అడ్లూర్ ఎల్లారెడ్డిలో..



సదాశివనగర్‌లో ఓటింగ్ కేంద్రం వద్ద బందోబస్తును పరిశీలిస్తున్న డీఎస్పీ శ్రీనివాసులు



ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చిన వృద్ధులు, మహిళలు